50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. Nl. 18. ప్రతి 50 పైసలు శుక్రవారం 18-1-1980

అన్నిరకముల ఇనుపసామానులు, కమ్ములు, బండిపట్టాలు, ఆంగ్లేర్లు మరియు చీలలు, పైపులు, హాండ్ పంపులు, పారలు, పలుగులు వగైరాలకు విచ్చేయండి.

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోను : 2017

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 3

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టాట్
కాపీయింగ్ సెంటర్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టాట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోను నెం : 2139
అన్నిరకములైన డాక్యుమెంట్లు, మార్కుల జాబితాలు, లైసెన్సులు మొదలగునవి కాపీలుకూడ ఇవ్వబడును

# ముఖ్యమంత్రిత్వంకోసం ప్రయత్నాలు- ఎవరు?



"ముఖ్యమంత్రిత్వానికి ప్రయత్నాలు" అంటూ ఈ మధ్య వార్తలు, వదంతులు విరివిగా వ్యాప్తిలోకి వచ్చాయి. ఎవరి ప్రయత్నమో, ఏమిటోమరి.

ఇందిరాగాంధీ ప్రధాని అయితే, చెన్నారెడ్డిగారిని కేంద్రానికి తీసుకొని తీరుతుంది కాబట్టి, ఖాళీ అయ్యే ముఖ్యమంత్రిత్వానికి ఎవరో ఒకరు నిర్ణయం కావాలి కాబట్టి, దానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయనే వూహాగానమే ఈ వార్తలకు, వదంతులకు ఆధారం అనుకోవాలి. చెన్నారెడ్డిగారు కేంద్రానికి తీసుకోబడితేనో, లేక ఆయనంతట ఆయన పదవీ పరిత్యాగం చేస్తేనో కొత్త ముఖ్యమంత్రి ప్రసక్తి వస్తుంది కాని, లేకుంటే అటువంటి ఆలోచనకు కూడా ఆస్కారం లేదు. ఇప్పుడు ఆ రెంటికీ అవకాశంలేదని స్పష్టమైపోయింది. తాను కేంద్రానికి పోవడంలేదని చెన్నారెడ్డిగారే ఖచ్చితంగా ప్రకటించారు. పిల్చినా పోవనేమాట జరిగేది కాదనుకోండి. రెండవది, చెన్నారెడ్డిగారు తనంతటతాను ముఖ్యమంత్రిత్వం వదలుకునే ప్రశ్నే వుండదు. చెన్నారెడ్డేకాదు, అంతటి వెర్రివాళ్ళు ఎవరూ వుండరు. అందువల్ల కొత్త ముఖ్యమంత్రిని గూర్చిన వూహలు, ఆలోచనలు అర్థంలేనివనే చెప్పాలి!

చెన్నారెడ్డికి ప్రత్యామ్నాయపు అభ్యర్థి అన్నపుడు అందరిదృష్టి రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డిమీద పడింది. కొన్ని పత్రికలు ఆయన ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ

—కొరవ 6 వ పేజీలో



నాగరాజ శవం - ముఖంమీద దెబ్బలు కనబడుతున్నాయి చూడండి.

# పోలీస్ పైశాచికానికి యువకుని బలి?

సిలి నాగరాజు అనే ఇరవయ్యేళ్ళ యువకుడు 12 తేది రాత్రి అనుమానపు చిమ్మచీకట్లు క్రమ్ముకున్న దారుణ పరిస్థితులలో మరణించాడు. అంతకు రెండు రోజులక్రితం అతడేదో ట్రాన్సిస్టర్ దొంగిలించాడనే నెపంమీద 1-వ టౌను పోలీసుస్టేషనులో నిర్బంధించారట. అంతే;

—కొరవ 6 వ పేజీలో

ధర్మాసుపత్రికి
నర్సింగ్ హోంకు

మామూలు వర్క్ షాపులకు
మా వర్క్ షాపుకు-
ఒక్కటే తేడా.

మన నెల్లూర్లో
మీ వాహనానికి
(ట్రాక్టర్, లారీ, రోడ్‌రోలర్, కారు)

సశాస్త్రీయమైన మరమ్మత్తు,
సమగ్రమైన సర్వీసింగు,
మా కొక్కరికే సాధ్యం.

స్వయంగా రండి-
సంతృప్తి పొందండి.

మీ రాక నాకాంక్షించు,

ఎం. జి. బ్రదర్స్

ఫోన్స్ : 306 అండ్. 2252

దర్గామిట్ట - నెల్లూరు

—డీలర్లు—

మాసీ ఫెర్గుసన్ ట్రాక్టర్సు, టాటా డీసెల్ వెహికల్స్, ఎన్‌ఫీల్డు మోటార్ సైకిల్స్, అంకో బ్యాటరీలు.



# కొత్త ప్రభుత్వాన్ని ఎదిరిస్తున్న పెద్ద చిక్కులు

.... చుండి జగన్నాథం ....

అనుకున్న దానికి విరుద్ధంగా జరిగింది' కారణం? ఈ అనుకునేవారికి ప్రజల ఆలోచనల తీరుతెన్నులు తెలియకపోవడమే. జనవరి 3, 6 తేదీలలో పరిస్థితిని పరిశీలించినవారికి - వ్యక్తులే కానీయండి, పార్టీలవారే కానీయండి-మాత్రం రాబోవు పరిణామం స్పష్టంగా తెలిసింది. ఆ 'కోవ'లోకి 'ఆమోకారైతు' రావడం ఆ పత్రిక చదువరుల సౌభాగ్యం.

ఐతే, ఇల్లు అలకంగానే పండుగ కాదంటీ। మనకందరికీ ముందున్నది ముసళ్ళ పండగ।

○ ○ ○

నూతన్నప్రభుత్వాన్నీ, మనలందర్నీ ఎదిరించే చిక్కులు పెద్దవి మూడున్నవి. ఒకటి-అల్లరులను దండోపాయం చేతనే గాక, ఇతరోపాయలద్వారా, గొప్ప రాజనీతి చతురతద్వారా ఎదుర్కోవలసివున్నది. అల్లరులు అనేక రకాలు - ఉన్మాదులు, ఉద్యోగులు, సైనికులు, జవాన్లు, ఉపాధ్యాయులు, కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులు, నిరుపేదలు, రెక్కాడితేగాని డొక్కాడనివారు, రెక్కాడినా డొక్కాడనివారు, రెక్కాడడానికికూడా అవకాశంలేని వారు, వీరందరూ ఎవరికి తోచినట్లు, ఎవరికి దొరికిన నాయకత్వాలను పట్టుకుని ద్వజమెత్తుతున్నారు. ఒక్కొక్క రకమైన సమస్యను అర్థంచేసుకుని, మనలభివృద్ధికి అనుకూలంగా దానిని పరిష్కరించవలసి వున్నది. ప్రభువులు, పార్టీలు, ప్రజలు అమితమైన సంస్కారాన్ని ప్రదర్శించి, గతంలోని అనుభవాల పాఠాలను నేర్చుకుని, అందుకనుగుణంగా తమ నడవడిని దిద్దుకుందురుగాక।

రెండు : గరీబీ తాండవిస్తూవుంటే, మనం ఆర్థికంగా, పారిశ్రామికంగా, వ్యావసాయికంగా, సాంస్కృతికంగా ఎంత మాత్రం పురోగమించలేము. నేడు మన దేశంలో అధికసంఖ్యాకుల ఆదాయం రోజుకు రెండు రూపాయలు. ఇది కనీసం అయిదురూపాయలైనా త్వరలో కాకపోతే, మనం సాధించే ప్రగతికి అర్థం?

ఈనాడు అధిక ఆదాయంవారు వైభవాన్ని అనుభవిస్తున్నారు. ఉద్యోగాలు. కొత్త కొత్తవి. విద్య, వైద్య, రవాణాసౌకర్యాలు అన్నీ వారికోసమే।

ఈ విధంగా ఏడ్చేవారేడుస్తుంటే, నవ్వేవారు నవ్వుతున్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావలెను.

అట్టడుగున వున్నవారికి సాయం అందవలెను. వారి శ్రమశక్తికి ఆధారం, తగిన ఆదాయం లభించడం ఆరంభం కావలెను.

ఇంతేగాక, గరీబుల దేశంలో, వారి పేరిట పదవులను, అధికారాలను పొందిన వారు సాదా జీవనాలు గడుపుతారా, లేక అమీరులవలె ప్రవర్తిస్తారా? ఇదివరకు వీరికి లభించిన అలవెన్సులలో, సౌకర్యాలలో చాలవరకు తగ్గింపు జరిగితే, తమ ప్రతినిధులుగా వీరిని ప్రజలు ఆదరిస్తారు.

మన వాసిలాల చూపిన మార్గాన్ని ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి, ప్రజా ప్రతినిధులారా?

మూడు: మన ఈశాన్య అస్సాం మొదలు కొని మేఘాలయదాకా, 'పరదేశీ'లకు స్థానిక ఆదివాసులకుమధ్య సంఘర్షణలు పెరుగుతున్నవి. మన నాయకులు ఎంతో

—కొరవ 8 పేజీలో




# కొత్త మంత్రులు- కర్ణాటక పరిణామం!

కేంద్రంలో 14 తేది కొత్త మంత్రివర్గం ఏర్పాటైంది. శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధానిగా, మరొక ఇరవైఒక్క మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే మంత్రివర్గం ఇంకా పూర్తిగా ఏర్పడలేదు. రక్షణశాఖ వంటివి ఇంకా ఖాళీగానే వున్నాయి.

మొదట విడత మంత్రులు, వారిశాఖలు ఇవి:

ప్రధానమంత్రి : శ్రీమతి ఇందిరాగాంధీ విదేశీ వ్యవహారాలు : పి. వి. నరసింహారావు; దేశవ్యవహారాలు: జైల్ సింగ్; ఆర్థికశాఖ: ఆర్. వెంకట్రామన్; వ్యవసాయం: రావు వీరేంద్రసింగ్; శక్తి, ఇర్రిగేషన్: ఎ బి ఎ ఘనిఖాన్ చౌదరి; విద్య: శంకరానంద్; రైల్వేలు: కమలాపతి త్రిపాఠీ; సమాచార, ప్రసారశాఖ: వి.పి. సాఠే; న్యాయశాఖ: శివశంకర్; నౌకాయానం, రవాణా: ఎ. పి. శర్మ; గృహనిర్మాణశాఖ: పి. సి. సేథీ; పౌరవిమానయానం, పర్యటనశాఖ: జె. బి. పట్నాయక్; పార్లమెంటరీ వ్యవహారాలు: భీష్మ నారాయణసింగ్; వాణిజ్యం: ప్రణబ్ కుమార్ ముఖర్జీ. వీరందరూ క్యాబినెట్ ర్యాంక్ మంత్రులు.

స్టేట్ మంత్రులుగా, ఆర్. వి. స్వామినాథన్ (వ్యవసాయం), జగన్నాథ పహాడియా (ఆర్థికశాఖ), ఎన్.ఆర్. లస్కర్ (ఆరోగ్యం), పి. వెంకటసుబ్బయ్య, యోగేంద్రమక్వానా (దేశవ్యవహారాలు), జాఫర్ షరీఫ్ (రైల్వేలు), కార్తీక్ ఒరావన్ (పర్యటనలశాఖ), నియమితులయ్యారు.

రాష్ట్రాలవారీగా చూస్తే, ఆంధ్రప్రదేశ్‌కు ఇద్దరు క్యాబినెట్‌శాఖమంత్రులు ఒక స్టేట్‌మంత్రి వచ్చారు. బీహారుకు కూడా అంతే. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు ఇద్దరు క్యాబినెట్ మంత్రులు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు ఒక క్యాబినెట్ మంత్రిపదవి, ఇంకొక స్టేట్ మంత్రిపదవి, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఒరిస్సా రాష్ట్రాలకు ఒక్కొక్క క్యాబినెట్ మంత్రి పదవి, అస్సాం, రాజస్థాన్, గుజరాత్‌లకు ఒక్కొక్క స్టేట్ మంత్రిపదవి లభించాయి.

రక్షణ, పెట్రోలియం, రసాయనాలు, ఉక్కు, గనులు, ప్లానింగ్, పరిశ్రమలు, లేబర్ వంటి శాఖలను తాత్కాలికంగా ఈ మంత్రులకే అదనంగా అప్పగించారు.

ఈ మంత్రివర్గంలో పి. వి. నరసింహారావు, వెంకటరామన్, రావువీరేంద్రసింగ్, జైల్‌సింగ్, శివశంకర్, అబ్దుల్‌ఘనీఖాన్ చౌదరి, భీష్మనారాయణసింగ్, వి. పి. సాఠే కేంద్రమంత్రులుగా కొత్తవారు. స్టేట్‌మంత్రులలో కూడాఅధికులుకొత్తవారు వున్నారు.

## ఈ వారం విశేషాలు

### ప్రగల్భాలతో పరాభవం పాలైన రెండవముఖ్యమంత్రి!

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ రాజీనామా చేశారు. ప్రగల్భంతో విరుచుకపడిన రెండవ ముఖ్యమంత్రి కూలిపోయారు. ఇంచుమించు రెండేళ్ళ క్రితం వెంగళరావుకు అదే జరిగింది. 'అమ్మ బొమ్మ భ్రమ అని, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు తాను అమలు చేసినవి కాబట్టి, ఓటర్లంతా తనను బలపరుస్తారని ఆ రోజు వెంగళరావు ప్రగల్భాలు పలికారు. కాని, ఓటర్లు ఆయన్ను పట్టించుకోలేదు. దేవరాజ్ అర్స్ కూడా ఇటువంటి భ్రమలతోనే ఇందిరాగాంధీకి దూరమయ్యారు. కర్ణాటక రాష్ట్రంలో ఇందిరాగాంధీ పేరు విన్పించకుండా చేస్తానని ప్రగల్భాలు పలికారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికలలో కర్ణాటక ఓటర్లు దేవరాజ్‌అర్స్ పేరు విన్పడకుండాచేశారు. తమ అంతస్థు, శక్తి సామర్థ్యాలు, ప్రజలలో తమకున్న పలుకుబడి, ఇవేవీ ఆలో

—కొరవ 8వ పేజీలో

GRAND GALA OPENING!

on 22nd January 1980

Foot Wear Show Room

(JAYASHREE FOOT WEAR)

IN

PINAKINI SUPER MARKET

All new varieties
B.S.C Shoes for CONVENT CHILDREN
Genuine Leather Cheppals, Leather Sandles for GENTS & LADIES

*Please Visit*
OUR NEW SHOW ROOM

*We require a SALES MAN. Please apply immediately.*

# తెలుగు చిత్రాలలో హాస్యం స్వారస్యం కోల్పోయిందా?

మన సినిమాలు క్రమక్రమంగా అసలు, సిసలు హాస్యానికి మంగళం పాడేస్తున్నాయి. సహజంగా, అసంకల్పితంగా ప్రేక్షకుడినోట నవ్వుతెప్పించే సినిమాలు ఇప్పుడు కరువవుతున్నాయి. ఒకప్పుడు రేలంగి హాస్యపాత్రలతో ప్రేక్షకులను మురిపించేవారు. ఆయన చిత్రాలనుగురించి ఇప్పటికికూడా చెప్పుకొని నవ్వుకుంటుంటాం మనం. ప్రేక్షకుడి హృదయంలోకి సూటిగా చొచ్చుకొనిపోయే సున్నితమైన, సహజమైన నటన ఆయనది. రమణారెడ్డి, రేలంగి తెలుగు ప్రేక్షకులు మరవలేని హాస్యనటులు.

సినిమాకు, ఆ రోజుల్లో హాస్యపాత్రే ప్రాణం. ఆ పాత్రలు బలవంతంగా కల్పించినవి కావు. అవి కథతో సంబంధమై వుండేవి. సహజంగా కన్పించేవి.

మాటలో తిప్పిన ఒక మెలిక, ఒక వంకరచూపు, లేదా ఒక చిలిపిచేష్ట.... ఇటువంటిసాధారణ చర్యలద్వారా హాస్యం పుట్టించడంలో రేలంగి, రమణారెడ్డి జంట తర్వాత మరెవ్వరూ సఫలీకృతులు కాలేకపోయారు. వారి తర్వాత తెలుగు చిత్రాలలో హాస్యరసం ఇంకిపోయింది.

కొన్నాళ్ళు పద్మనాభం, రాజబాబు హాస్యనటన చేశారు. కానీ, వారిహాస్యంలో స్వారస్యం తక్కువ. మరీ రాను, రాను వారిది వెగటు హాస్యం అయింది. చలం కొంతెం నయంగా వుండేవాడు. ఆయనకు అవకాశాలు పోయాయి. 'కథతో సంబంధంలేని హాస్యపాత్రలు రక్తికట్టవు. అందువల్ల దొరికిన పాత్రనల్లా ధరించడంకన్న, సహజమైన పాత్రలు లభించినప్పుడు మాత్రమే నటించడం మంచిదని' ఒక పత్రికా విలేఖరితో చలం అన్నమాట మన హాస్యనటులందరూ తలదాల్చవలసిన నియమనిబంధనవ్వడొమ్తున్న సినిమాలలో కథకు, హాస్య పాత్రకు సంబంధం వుండడంలేదు. నవరసాల్లో ఈ రసం ఎక్కడ లోపిస్తుందోనని బలవంతంగా ఇరికించినట్లు వుంటున్నాయి హాస్యపాత్రలు. అందుకే అవి స్వారస్యం కోల్పోయి పేలవంగా కన్పిస్తున్నాయి.

### తాత-మనవడుగా అక్కినేని

అన్నపూర్ణా స్టూడియోస్ ఫిబ్రవరినుంచి ప్రారంభిస్తున్న వర్ణచిత్రంలో అక్కినేని 'తాత - మనవడు' గా ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి జంధ్యాల కథ, మాటలను; చక్రవర్తి సంగీతాన్ని, సెల్వరాజ్ కెమెరాను సమకూరుస్తున్నారు. జయసుధ, మోహనబాబు ఇతరతారలు తారాగణం. తండ్రీ - కొడుకులుగా, అన్నదమ్ములుగా అక్కినేని ద్విపాత్రాభినయం చూసిన ప్రేక్షకులకు 'తాత-మనవడు' గా అక్కినేని ద్విపాత్రాభినయం క్రొంగొత్త ఆకర్షణేమరి.

### రామలక్ష్మి కథకు తెరరూపం

ఆరుద్ర రామలక్ష్మి వ్రాసిన 'దారి తప్పిన తండ్రి' నవలకు సినిమాయోగం పట్టింది. అనంతలక్ష్మి అధినేత దగ్గుపాటి భాస్కరరావు, కట్టా సుబ్బారావు దర్శకత్వంలో ఫిబ్రవరినుంచి ప్రారంభిస్తున్న ఈ చిత్రానికి సత్యానంద్, సత్యం మార్తాండ్, వెంకట్ సాంకేతిక వర్గం.

### మార్చినుంచి భట్ చిత్రం

ఎన్ టి ఆర్, అక్కినేని, శోభన్‌బాబు, కృష్ణ- ఈనలుగురితో చిత్రాలను నిర్మించిన ఘనత నిర్మాత యస్. యస్. భట్‌కు దక్కింది. ఎన్ టి ఆర్ తో తోడు-నీడ, అక్కినేనితో భలేరంగడు, శోభన్‌బాబుతో గుణవంతుడు, కృష్ణతో కత్తులరత్తయ్య చిత్రాలు తీసిన భట్ ఇప్పుడు కృష్ణతో మార్చినుంచి శ్రీ ఉమా ప్రొడక్షన్స్ బ్యానరుపై శ్రీ మాదిపుష్పాభట్ నిర్మాతగా ఓ క్రైమ్ చిత్రాన్ని కె యస్ ఆర్ దాస్ దర్శకత్వంలో నిర్మించడానికి నిర్ణయించినట్టు తెలుస్తుంది.

> ### ప్రశ్నోత్తరావళి
>
> మా మద్రాసు విలేఖరి 'విజయమ్' వచ్చే వారం నుంచి పాఠకుల ప్రశ్నలకు జవాబులిస్తారు. మీ ప్రశ్నలను ఈక్రింది చిరునామాకు పంపాలి.
>
> విజయమ్
>
> 10, మేడ్లి Ist స్ట్రీట్
>
> మద్రాసు-17.

### బండోడుగా కృష్ణంరాజు-గుండమ్మగా జయప్రద!

దాసరి కథ, మాటలు, చిత్రానువాదం, దర్శకత్వం సమకూరుస్తున్న విజయలక్ష్మి మూవీస్ కొత్త వర్ణచిత్రం 'బండోడు-గుండమ్మ'కు కొత్త సంవత్సరంలో రికార్డింగ్ ముహూర్తం జరిగింది. బండోడి పెళ్ళి గుండమ్మ చేస్తే, బందరంత పందిరెయ్యరా-దంతాడమా రాజమండ్రి రంగు వెయ్యరా'' అనే వేటూరి గీతాన్ని చక్రవర్తి సారథ్యంలో సుశీల, బాలసుబ్రహ్మణ్యం పాడారు. బండోడుగా కృష్ణంరాజు గుండమ్మగా జయప్రద నటిస్తున్న ఈ చిత్రానికి జి. వి. యస్ రాజు నిర్మాత.

—విజయమ్

★

# మా భూమి, నిమజ్జనం-మనకంటే ముందు విదేశీయులే చూస్తున్నారు!

బెంగుళూరులో 3 తేది నుంచి అంతర్జాతీయ చలనచిత్ర ప్రదర్శన 'ఫిల్మోత్సవ్' 80, ప్రారంభమైంది. ఇది పోటీ ప్రదర్శన కాదు-కేవలం ఉత్సవాలు మాత్రమే. దాదాపు రెండువారాలకు పైగా జరిగే ఈ ఫిల్మోత్సవంలో 18 దేశాలు పాల్గొంటున్నాయి 111 విదేశీ చిత్రాలు ప్రదర్శించబడుతున్నాయి.

ఈ ఉత్సవానికి జనవరి 3 తేది లాంఛనంగా చిత్రాల తొలి మహిళ దేవికారాణి ప్రారంభోత్సవం జరిపారు. ప్రారంభచిత్రంగా 'క్యూబా మెక్సికో'ను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ఒక ఫిలిం మార్కెట్ ఏర్పాటు చేశారు. దాదాపు 85 చిత్రాలు ఈ మార్కెట్ లో ప్రదర్శిస్తున్నారు. 32 దేశాల ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు.

ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ బెంగుళూరులోని 11 సినిమా థియేటర్లలో వివిధదేశాల చిత్రాలు ప్రదర్శిస్తున్నారు. అమెరికా, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలనుండి పత్రికా ప్రతినిధులు ఈ ఉత్సవంకోసం వచ్చారు.

ఈ ఫిల్మోత్సవ్‌లో ప్రదర్శితమవుతున్న చిత్రాలు పెక్కు అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో ప్రశంసలు అందు




కొన్నవే. చిత్రరంగంలో మహామహులైన దర్శకులెందరో ఈ ఉత్సవంలో తమచిత్రాలతోసహా పాల్గొంటున్నారు. సత్యజిత్‌రాయ్‌వంటి దిగ్గజాలు దర్శకులు కూడా ఇందులో పాలుపంచుకొంటున్నారు. కాని తెలుగుచిత్రాలు కూడా ఒక్కటి

—కొరకు 8 వ పేజీలో

కొత్తది
నల్లది
శక్తిగలది సూపర్

ఆమోఘమైన టాప్-సీల్
వాడని శక్తికి రుజువు.

అందరికన్న
నేనే గొప్ప!




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త
నిప్పో
సూపర్ బ్యాటరీ

సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత : ఇండో నేషనల్.

# కొత్త ప్రభుత్వానికి చిక్కులు

(2 పేజి కొరవ)

జాగరూకులై ప్రవర్తించి, ఈ సూక్ష్మతి సూక్ష్మమైన, జటిలమైన సమస్యను పరిష్కరించవలెను

° ° °

అవన్నీగాక ఇంకో అంతర్జాతీయ సమస్యవచ్చి మనమీదికి దొర్లింది. మనం ఇప్పుడు చైనా-అమెరికా-పాకిస్తాన్ బలగంతో చేరి రష్యా - ఆఫ్గన్ బలగాన్ని విరోధిస్తామా లేక రష్యా-ఆఫ్గన్ కూటమితో చేరి చైనా-అమెరికా-పాకిస్తాన్ కూటమిని కాదందామా? ముందుగొయ్యి, వెనక గొయ్యి!

అలీన మంత్రజపంచేస్తూ కూర్చుంటే, ఇది పరిష్కారమయ్యే అంశంకాదు. అలీన విధానం మంచిదే. కాని, దానిని రక్షించ దానికి సద్బుద్ధితో, దీక్షతో, లోకోపకార దృష్టితో, స్వకీయ సంరక్షణ పంథాను అనుసరించి వర్తించి మనం కడతేరవలసి వున్నది.

బంగ్లాదేశ్ అనుభవం మనకున్నది. ఆచార్య కృపలానీ మార్గదర్శనంవున్నది.

ఈ సందర్భంలో ఈ శతాబ్దపు తొలి దశలో ఆంగ్లసీమలో రేగిన ఒక వివాదం గుర్తుకు వస్తున్నది. అప్పుడు పాలస్తీనా రాజ్యం వుండేది. ఇజ్రాయిల్ రాజ్యం జన్మించలేదు. ఆ రాజ్యంలో ముస్లిములకు, యూదులకు సంఘర్షణ వుంటూ వుండేది. బ్రిటిష్ ప్రభుత్వ పక్షాన ఒక రాయబారి హైకమీషనర్ అనే బిరుదంతో ఆ రాజ్యంలో వుండేవారు.

ఆతనిమీద ఉభయపక్షాలనుంచి నిరంతరం ఏదో ఒక ఫిర్యాదు వస్తూనేవు ఉండేది. "ఇదేమిటి ఈ గొడవ? ఇట్లా ఎన్నాళ్ళు? ఈ రాయబారిని వెనక్కు పిలిపించి, ఇంకొకర్ని పంపరాదా?" అని బ్రిటిష్ పార్లమెంటులో విమర్శకులు ప్రభుత్వాన్ని నిలవేసి అడిగేవారు. ఓపికగా; అంతావిని, చివరకు ఆనాటి విదేశాంగమంత్రి అన్నాడట: "నాయనలారా! ఈ రాయబారే అక్కడ వుండదగినవారు. ఆ రాజ్యంలో ఒకరు మెచ్చి, ఒకరు నిందిస్తే పెద్దచిక్కు! ఇద్దరూ నిందిస్తే, అతడు నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నాడని తాత్పర్యం. కావున, అతణ్ణి మేము అక్కడ నుంచి కదిలించదలచుకోలేదు."

అటువంటి నిశితమైన దృష్టి నేడు మన కవసరం. మనంవీరి పక్షంకాకూడదు, వారి పక్షం కావదు మన పక్షంగానే మనం వుండి, ధర్మాధర్మాలను గ్రహించి నడచుకోవడం మనకు శ్రేయస్కరం. *

## కర్ణాటక పరిణామం

(2 వ పేజి కొరవ)

చించకుండా కొండను ఢీకొన్న పొట్టేళ్ళ మాదిరి ఈ ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రవర్తించారు. పరాభవంపాలయ్యారు.

కర్ణాటకలోని మొత్తం 28 స్థానాలలో ఇం. కాం. జరవయ్యేదింటిని, మిగిలిన ఒక్కటీ జనతా కైవసం చేసుకోవడంతో దిక్కుతోచని దేవరాజ్ అర్స్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేశారు. ఎన్నికల ముందు ఆయన ప్రగల్భాలు ఎటువంటివైనప్పటికీ, ఎన్నికల తర్వాత మాత్రం అసలు, సిసలు ప్రజాస్వామ్యవాదిగా ప్రవర్తించారు అర్స్.

అర్స్ స్థానంలో ఇందిరా కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఆర్. గుండూరావు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనకు ఇం. కాం. ఎమ్మెల్యేల బలమేకాదు- అర్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతుకూడా లభించింది. మొదటివిడతగా ఇద్దరు మంత్రులు- బంగారప్ప, వీరప్పమొయిలూ 12 తేది ప్రమాణ స్వీకారం చేశారు. *

## ఫిల్మోత్సవ్

(7వ పేజి కొరవ)

ప్రదర్శిస్తున్నారు.

వాటిలో 'మాభూమి' మొదటిది. డిసెంబరు 31 తేది ఈ చిత్రాన్ని పత్రికా ప్రతినిధులకు ప్రత్యేకంగా ప్రదర్శించారు.

సామాజిక స్పృహ, నిబద్ధత వున్న చిత్రం మాభూమి. దీనిని కొందరు ఆద్యుదయ యువకులు నిర్మించారు. తెలంగాణ ప్రజలు, నిజాం పరిపాలనలో అనుభవించిన కడగండ్లు, రజాకార్ల ఉద్యమం, ఉధృతంగా చెలరేగిన ప్రజావిప్లవం వగైరాలు ఈ చిత్రంలో కథాంశాలు.

ఫిల్మోత్సవ్‌కు ఎన్నికైన రెండో తెలుగుచిత్రం నిమజ్జనం. బి. యస్. నారాయణ ఈ చిత్రానికి దర్శకుడు.

మాభూమి, నిమజ్జనంరెండూ నిర్మాణం పూర్తిచేసుకొని ఏడాది కావస్తున్నది. నిమజ్జనంకుజాతీయబహుమతికూడా లభించింది. కానీ, మన దౌర్భాగ్యంవల్లనో, ఏమో, ఈ రెండూ ఇప్పటివరకు విడుదలకు నోచుకోలేకున్నాయి. తెలుగు ప్రేక్షకులు చూడలేని ఈ చిత్రాలనుఎందరోవిదేశీయులు మనకంటే ముందు చూస్తున్నారు. *

## పంచాంగం

### మాఘమాసము

జనవరి 18 తేది మొదలు ఫిబ్రవరి 16 తేది వరకు.

### కాలము

ఈ మాఘమాసం వృష్టి, శుక్లపక్షము, అప్పటప్పట స్వల్పముగావర్షముకురియును కృష్ణపక్షము గాలి, మబ్బులు, అర్ఘ, అన్ని ధాన్యములు, మానెలు, రసవస్తువులు, పశువులు, ధరలుహెచ్చు, అరిష్ట, ప్రజలు బాధలకు గురియగుదురు.

### గృహప్రవేశ ముహూర్తం

జనవరి 27 తేది ఆదివారము గృహప్రవేశ ముహూర్తము కలదు.

### పెళ్ళిముహూర్తము

జనవరి 19, 20, 23 తేదీలు పెళ్ళి ముహూర్తము.

### జనవరి తిథులు

19 శని విదియ రా 11-57 గం. వ.
20 ఆది తదియ రా 9-40 గం. వ.
21 సోమ చవితి రా 7-28 గం. వ.
22 మంగళ పంచమి సా 5-54 గం. వ.
23 బుధ షష్ఠి మ 2-43 గం. వ.
24 గురు సప్తమి మ 12-32 గం. వ
రథసప్తమి సవ్వాది
25 శుక్ర అష్టమి ఉ 10-31 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి. *



## S. S. C. విద్యార్థులకు

పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు పరీక్షల్లో సులభముగాపాస్ అగుటకు మా కలీ ఎగ్జామినర్ ను చదవండి ధర రు. 4. పోస్టేజి అదనం.

## ఖాళీస్థలం అమ్మబడును

సరస్వతి నగర్ (ఏ. సి. నగర్ వద్ద) 80 అంకణముల ఖాళీస్థలం అమ్మబడును.

సవితా ఎంపోరియం
యమునాబిల్డింగ్స్, ట్రంకురోడ్డు-నెల్లూరు



## ముఖ్య ప్రకటన

### బహిరంగ వేలం నోటీసు

"జమీన్‌రైతు" 12-10-78 మరియు 18-10-78 సంచికలలో ప్రకటించిన ప్రకారం తే 4-11-78 దిన, కుదువ వ్యాపారి వూరిలో లేనందున, కుదువ నగల వేలము జరుపబడలేదు.

ఆ ప్రకటనలలో వివరించిన వాటిలో యింకనూ విడుదల కాక మిగిలివున్న, కాలపరిమితి దాటిన, కుదువ నగలు అందులో వివరించిన అర్డరులో తే 5-2-1980 ది ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు నాచే బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును.

బి. వెంకటేశ్వర్లు,
ప్రభుత్వము నియమించిన వేలముదారు
(నెల్లూరు జిల్లాకు)
27/90, వెంకటేశ్వర పురం
(పాలకేంద్రం ఎదుట) నెల్లూరు-524005

# అశ్రుతర్పణం

మానవత్వం మూర్తీభవించిన సౌజన్యమూర్తి, సర్వజన రంజకుడు, దయాగుణ శోభితుడు నా సహోదరుడు

## శ్రీ ఎస్. వి. రమణయ్య

తే 12-1-80 ది స్వర్గస్థులైనారు.



మా సోదరుని పవిత్ర స్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపమును వెల్లడించుటకు విచ్చేసిన అశేష బంధుమిత్రులకు మా ధన్యవాదాలు.

తే 26-1-80 ది శనివారము కర్మక్రతువులు సూళ్ళూరుపేటలోని మా స్వగృహములో నిర్వహింపబడునని తెలియజేయుచున్నాము.

డాక్టరు ఎస్. వెంకటసుబ్బయ్య, M. B. B. S.,
జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, కాకినాడ.

అల్లుళ్ళు, బావమరదులు :

చదలవాడ వెంకటశేషయ్య, సూదూరు
,, రాఘయ్య, చెన్నూరు
,, వెంకటేశ్వర్లు, సూదూరు
,, కృష్ణమూర్తి, నాయుడుపేట
పాములూరు సుబ్బరామయ్య, Asst. Engineer I & P D., సూళ్ళూరుపేట
చదలవాడ రాజగోపాల్, అలిమిలి

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (AP)